RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 219 పేజీలు - 08 ఆదివారం 05 జులై 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక






### -పేదలకు సేవచేసే భాగ్యం దక్కడం అదృష్టం


● పాలమూరు నుంచి ఎందరో మహానుభావులు వచ్చారు ● పాలమూరు బిడ్డలు పార పట్టగలరు..పాలన చేయగలరు ● మిడ్జిల్ నన్ను భుజానికెత్తుకుని ఆదరించింది ● మిడ్జిల్ మండల అభివృద్ధి బాధ్యత ఇక భట్టిదే ● బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు ● ఆకుటుంబాలకు వేల ఎకరాల ఫామ్‌హౌజ్‌లు ఎలా వచ్చాయి ● మిడ్జిల్ రాజకీయ కృతజ్ఞతా సభలో సిఎం రేవంత్ రెడ్డి

# మిడ్జిల్‌లో నాటిన మొక్క..
# మహావృక్షమైంది

**తొలి అక్షరం/మహబూబ్‌నగర్, జూలై 4:** ఆనాడు మిడ్జిల్ మండల ప్రజలు నాటిన మొక్క ఇవాళ మహా వృక్షమై, ప్రజలకు చేవ చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తొలిసారిగా 2006 జులై 4న మిడ్జిల్ ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేసుకున్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో సీఎం మాట్లాడారు. తన రాజకీయ ప్రయాణంలో కీలకమైన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మిడ్జిల్, కల్వకుర్తి ప్రాంతాలకు గతంలోనూ గొప్ప గొప్ప నాయకులు ఉండేవారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎంగా చేసిన బూర్గుల రామకృష్ణారావు మహబూబ్‌నగర్ బిడ్డే. ఎంపీగా, కేంద్రమంత్రిగా దేశానికి సేవలందించిన జైపాల్‌రెడ్డి ఈ జిల్లా బిడ్డే. 2006లో జడ్పీటీసీ మిగతా2లో...

## యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని
# అధిగమించాం

● ఇంధనంపై ప్రజలను భయపెట్టే యత్నాలు జరిగాయి
● అయితే సమర్థంగా సవాళ్లను అధిగమంచగలిగాం
● రాజస్థాన్‌లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన ప్రధాని మోడీ



**తొలి అక్షరం/జయపుర,జూలై 4:** పశ్చిమా సియా సంక్షోభం వేళ దేశంలో ఇంధన సంక్షోభాన్ని విజయవంతం ఎదుర్కొన్నట్లు ప్రధాని మోడీ అన్నారు. ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు జరిగాయి. రాజకీయాలు చేశారు. కానీ వారి కుట్రలు ఫలించ లేదు. కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు తప్ప దేశంలో ఎక్కడా ఇంధన సరఫరా ఆగలేదని అన్నారు.


మిగతా2లో...

## ప్రజారోగ్య పరిరక్షణకు
# పకడ్బదీ చర్యలు

● ఆహార భద్రతను కట్టుదిట్టంగా అమలు ● డ్రగ్ కంట్రోలర్ , ఫుడ్ సేఫ్టీ విభాగాలు కలసి పనిచేయాలి ● అధికారులకు సిఎస్ సంజయ్ జాజూ ఆదేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 4 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆహార భద్రతా నిబంధనలను కట్టు దిట్టంగా అమలు చేయాలని, మిగతా2లో...



## పార్లమెంట్ వర్షాకాల
# షెడ్యూల్ ఖరారు

**జూలై20 నుంచి ఆగస్ట్ 13 వరకు సమావేశాలు**

**ఎక్స్ వేదికగా వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 4:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారయ్యింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సిఫారసు మేరకు పార్లమెంట్ 2026 వర్షాకాల సమావేశాలను నిర్వహించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆమోదం తెలిపారు. దేశ ప్రాధాన్యత కలిగిన కీలక అంశాలపై అర్థవంతమైన చర్చలు, సమగ్ర మిగతా2లో...

## నిజమైన ప్రజానాయకుడు
# మన రేవంత్

- ప్రజల కోసం పరితపించే పెద్ద మనసు ఆయన సొంతం
- నిరంతరం పేదల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి
- మిడ్జిల్ సభలో సిఎం రేవంత్‌పై భట్టి ప్రశంసలు



**తొలి అక్షరం/నాగర్‌క్నూలు,జూలై 4:** తనను ఆదరించిన ప్రజల దీవన పొందాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డిది పెద్ద మనసని డిప్యూటి సిఎం భట్టి విక్రామర్క అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన, పేదలను ఆదుకోవాలన్న ఆకాంక్ష రేవంత్ రెడ్డిలో ఉన్నాయని అన్నారు. రేవంత్‌ను దగ్గరగా చూసిన వ్యక్తిగా ఆయనలో ఉదాత్తమైన ఆశయాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మిడ్జిల్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. రెండు దశాబ్దాల క్రితం తనను జడ్పీటీసీగా దీవించిన ఈ ప్రాంత ప్రజల చెంతకు, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మారి కృతజ్ఞతలు చెప్పుకోవడానికి రావడం రేవంత్ రెడ్డి ఉన్నతమైన సంస్కారానికి మిగతా2లో...

## అభివృద్ధి కార్యాక్రమాల్లో
# వేగం పెంచాలి

● క్యూర్ పరిధిలో అర్బన్ హౌసింగ్‌కు అత్యంత ప్రాధాన్యత ● రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు ఆధునిక శాశ్వత భవనాలు ● ప్రభుత్వ ప్రాధాన్యతల అమలులో సమన్వయంతో పనిచేయాలి ● అధికార యంత్రాంగానికి మంత్రి పొంగులేటి దిశానిర్దేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 4:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో అఫర్డబుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ స్కీమ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణంపై శనివారం నాడు సచివాల యంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతమైంది. ఇది దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఇదే స్ఫూర్తిని క్యూర్ పరిధిలో చేపట్టబోయే మిగతా2లో...




## భట్టి విక్రమార్క
# గోబెల్స్ ప్రచారం

● అప్పులపై తప్పుడు లెక్కలు ● రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారవు ● బిఆర్ఎస్ దిగిపోయేనాటికి అప్ప రూ.4.14 లక్షల కోట్లు మాత్రమే. ● మీడియా సమావేశంలో మండిపడ్డ హరీష్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 4:** బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పు రూ. 5.16 లక్షల కోట్లు అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పిన మాటలు అవాస్తవమని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ చేసిన రూ.15 వేల కోట్ల అప్పును కూడా బీఆర్ఎస్ ఖాతాలో చూపారని విమర్శిం చారు. రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారిపోవంటూ ఘాటుగా స్పందిం చారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లా డుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి చెల్లించాల్సిన మొత్తం అప్పు మిగతా2లో...

## రేవంత్ రెడ్డికి బండి
# శుభాకాంక్షలు



# మిడ్జిల్‌లో నాటిన మొక్క..మహావృక్షమైంది

(మొదటి పేజీ తరువాయి)

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను ఇక్కడి ప్రజలు అక్కున చేర్చుకున్నారు. నాది ఈ నియోజకవర్గం కాకపోయినా.. నమ్మకంతో గెలిపించారు. మీరు నాపై పెట్టిన నమ్మకమే.. ఇవాళ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మండలాలు 2006లో డార్క్ మండలాలుగా ఉండేవి. నా రాజకీయ జీవితంలో కీలకమైన మిడ్జిల్ మండలానికి ఏదైనా చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ మండలాన్ని దత్తత తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నానని ప్రకటించారు. నేను ఏనాడూ పదవి, అధికారాన్ని దుర్వినియోగం చేయలేదు. వందేళ్లుగా కులగణన జరగలేదు. రాష్ట్రంలో కులగణన చేపట్టి దేశానికే దిక్సూచిగా నిలిచాం. దొర దురహంకారాన్ని మరోసారి బొందపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ అన్నను దొర గడీ ముందు గంటల కొద్దీ నిలబెట్టారు. రాష్ట్రంలో పదేళ్లపాటు పేదలకు సొంతింటి కల నెరవేరలేదు. ఈ ప్రభుత్వం గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల కలను సాకారం చేస్తోంది. రూ.70వేల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని రూ.8.50 లక్షల కోట్ల అప్పుల స్థాయికి దిగజార్చారు. కేసీఆర్ ఏ గ్రామంలోనైనా డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారా? మూడెకరాల భూమి ఇచ్చారా? కోటి ఎకరాలకు నీరు ఇచ్చారా?ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? అంటూ ప్రజలను ప్రశ్నించారు. ఇసుక దోపిడీకి అడ్డువచ్చిన నేరెళ్ల దళితులను లారీలతో తొక్కించారు. పదేళ్లు తన కుటుంబానికి, బంధువులకు తప్ప.. ఎవరికైనా ఉద్యోగాలు, పదవులు వచ్చాయా అని అన్నారు. కేసీఆర్ కుటుంబం దోపిడీలు, దొంగతనాలు మళ్లీ మొదలు కావడానికి ప్రజాపాలన పోవాలా? కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా వచ్చిందన్నారు. కేటీఆర్, కవిత, హరీశ్‌రావుకు రూ.వేల కోట్ల విలువైన భూములు, ఫామ్‌హౌస్‌లు ఎక్కడి నుంచి వచ్చాయని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మిడ్జిల్ డార్క్ మండల కాదు.. వెలుగు రేఖ అని నిరూపించాలన్నారు. 2006లో జెడ్పీటీసీగా తనపై పోటీ చేసిన రబ్బానీకి ప్రభుత్వ పదవి ఇస్తామని చెప్పారు. పేదల మధ్య పెరిగిన తనకు పేదల కష్టాలు, సమస్యలు తెలుసని అన్నారు. కానీ దొరలకు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఉండదన్నారు. అన్ని గ్రామాల్లో సమస్యలు పరిష్కారమైతే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,ఎంపి మల్లు రవి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

(మొదటి పేజీ తరువాయి)

శనివారం రాజస్థాన్‌లోని బాలోత్రా జిల్లా పచ్‌పద్రాలో దేశంలోని తొలి గ్రీన్‌ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను మోడీ ప్రారంభించారు. సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పెట్రోకెమికల్స్, రైల్వేలు, రహదారులు, మెట్రో, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ ప్రసార ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించారు. మోడీ మాట్లాడుతూ.. దేశ ఇంధన భద్రత, పశ్చిమాసియా యుద్ధం సమయంలో భారత్ ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రధాని తెలిపారు. ఈ సమయంలో భారత్‌లో ఇంధన కొరత వస్తుందని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆరోపించారు. ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు రూ.75 వేల కోట్లకు పైగా నష్టాన్ని భరించాయని తెలిపారు. ప్రజలపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం లీటరుకు రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని కూడా తగ్గించిందని పేర్కొన్నారు. భారత్‌కు పెద్దగా చమురు నిల్వలు లేవని గుర్తుచేసిన ప్రధాని.. యుద్ధం సమయంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 120 డాలర్లకు పెరిగిందన్నారు. కొన్ని దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40-50 శాతం పెరగడమే కాకుండా రేషన్ విధానం కూడా అమలు చేశారని చెప్పారు. అయితే భారత్‌లో మాత్రం ఒక్కరోజు కూడా ఇంధన కొరత తలెత్తలేదని స్పష్టం చేశారు. సంక్షోభానికి ముందు భారత్ కేవలం 25-26 దేశాల నుంచే ఇంధనం దిగుమతి చేసుకునేదని.. కానీ యుద్ధం ప్రారంభమైన తర్వాత భారత దౌత్యపరమైన ప్రయత్నాల వల్ల 40కిపైగా దేశాల నుంచి చమురు, ఇంధనం దిగుమతి చేసుకున్నామని ప్రధాని వెల్లడించారు. దేశ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమమే భారత్‌కు అత్యంత ప్రాధాన్యం అనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చామని అన్నారు. భారత్‌కు అవసర మైన ఎల్పీజీలో దాదాపు 60 శాతం దిగుమతుల ద్వారానే వచ్చేదని.. అందులో 90 శాతం హోర్ముజ్ జలసంధి మార్గంలో గల్ఫ్ దేశాల నుంచే వచ్చేదని తెలిపారు. యుద్ధం కారణంగా సరఫరా దాదాపు నిలిచిపోయిన సమయంలో రిఫైనరీల సామర్థ్యాన్ని వినియోగించి కేవలం ఏడు రోజుల్లోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని 35 వేల మెట్రిక్ టన్నుల నుంచి 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచామని చెప్పారు. ఇప్పటివరకు ఎల్పీజీ ఉత్పత్తి చేయని కొన్ని రిఫైనరీలను కూడా ఈ అవసరానికి అనుగుణంగా మార్చినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పైప్ ద్వారా సహజ వాయువు కనెక్షన్లను వేగంగా విస్తరించామని, 11 లక్షలకుపైగా కుటుంబాలకు కొత్త పీఎన్‌జీ కనెక్షన్లు అందించామని ప్రధాని వెల్లడించారు.మార్కెట్ అంచనాల ప్రకారం గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,000 వరకు చేరే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం రూ.950లోపే అందిస్తున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభానికి కారణమైందన్నారు. సమస్యను ముందుగానే అంచనా వేసి సరైన నిర్ణయాలు తీసుకున్నాం. దేశ వనరులను సమర్థంగా వినియోగించాం. దౌత్య శక్తిని సానుకూల ంగా ఉపయోగించాం. ఇది దేశ ఇంధన భద్రతను పెంచడంతో పాటు పెట్రోకెమికల్ రంగంలో స్వయం సమృద్ధికి దోహదపడుతుందని.. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అదనంగా జైపూర్ మెట్రో రెండో దశ, రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, బికానేర్ సోలార్ పార్కులు, విద్యుత్ ప్రసార లైన్లు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధాని దేశానికి అంకితం చేశారు.

# పార్లమెంట్ వర్షాకాల షెడ్యూల్ ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

చర్చోపచర్చలు, నిర్ణయాలు తీసుకునేందుకు ఈ సమావేశాలు వేదిక కానున్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇక ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశముండగా దేశ ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రత, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం, ఇతర సమకాలీన అంశాలపై కూడా ఇరు సభల్లో విస్తృతంగా చర్చలు జరిగే అవకాశం ఉంది. అలాగే ప్రతిపక్ష పార్టీలు కూడా వివిధ ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే అవకాశముంది. ఇటీవలి పరిణామాలు, దేశీయ, అంతర్జాతీయ అంశాలతో పాటు పలు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను కూడా ప్రతిపక్ష పార్టీలు ఈ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వం కూడా తన కీలక విధానాలు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను సభ ముందుకు తీసుకురానుంది. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ముందు ముగియనున్న ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు, చర్చలు జరిగే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వర్షాకాల సమావేశాల్లో ఎన్డీఏ ప్రభుత్వం పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకురానున్నట్లు తెలుస్తోంది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను సవరణలతో మళ్లీ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ బిల్లులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల సభ్యుల సంఖ్యను 50 శాతం పెంచే ప్రతిపాదన కూడా ఉండొచ్చని సమాచారం. ఇక ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీయడానికి సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం, అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్య వంటి అంశాలపై కేంద్రాన్ని ఇరుకున పెట్టేందుకు వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఈసారి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# సత్యసాయి ఆస్పత్రిని సందర్శించిన విజయ్ దేవరకొండ

**ఇక్కడ చిన్నారులకు హృద్రోగ చికిత్సలు చేయడం అభినందనీయం**

**సత్యసాయి స్కూల్ విద్య వల్లనే ఇంతటి వాడినయ్యానని వెల్లడి**




**తొలి అక్షరం/సిద్దిపేట, జూలై 4:** జిల్లాలోని కొండపాక సత్యసాయి సంజీవని శిశు హృదయాలయ హాస్పిటల్‌ను సినీ నటుడు విజయ్ దేవరకొండ, మాజీమంత్రి హరీశ్ రావు సందర్శించారు. ఆస్పత్రిలో 500 మంది చిన్నారులకు గుండె ఆపరేషన్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతి ఏటా 6000 గుండె ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడెక్కడి నుంచో పిల్లలు సత్యసాయి ఆస్పత్రికి వచ్చి చికిత్స చేయించుకుంటున్నారన్నారు. ప్రతి మనిషి తనకు చేతనైన సాయం చేయాలని... మనం చేసిన మంచే చివరకు మిగులుతుందని చెప్పుకొచ్చారు. తన ఏడాది జీతాన్ని ఈ దేవాలయానికి విరాళంగా ఇస్తున్నట్లు హరీశ్ ప్రకటించారు. పుట్టిన బిడ్డ గుండెలో రంధ్రం ఉంది, ప్రాణాలు నిలవడం కష్టం అన్న స్థితిలో వారికి ప్రాణాలు పోస్తే.. ఆ చిన్నారి ప్రాణాలతో పాటు వారి తల్లిదండ్రులు ప్రాణాలనూ కాపాడినట్లు అవుతుందన్నారు. ఈ ఆస్పత్రిని రాబోయే రోజుల్లో రీసెర్చ్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తామని చైర్మన్ చెప్పారన్నారు. తెలంగాణ నుంచి స్వతహాగా హీరోగా ఎదిగిన వ్యక్తి విజయ్ దేవరకొండ అని.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం ఆయనదని కొనియాడారు. కరోనా సమయంలో వేలాది మందికి సాయం అందించారని గుర్తుచేశారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు సత్యసాయి స్కూల్లోనే విజయ్ దేవరకొండ చదివారన్నారు. ఇక్కడ కులం, మతం లేదని.. ఆపదలో ఉన్న పిల్లలకు సేవలందిస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. అనంతపురంలో ఓ వ్యక్తి ఏర్పాటు చేసిన వ్యవస్థ ఎన్నో రకాల సేవలందిస్తోందని హీరో విజయ్ దేవరకొండ అన్నారు. 'ఈరోజు నేను ఇలా ఉన్నానంటే సత్యసాయి స్కూల్లో అందించిన విద్యే కారణం. కొందరు వ్యక్తులు చూపించే ప్రేమ, దయ వల్ల అనేక మంది జీవితాలు మారిపోతాయి. అలాంటి ప్రేమను చూపించిన గొప్ప వ్యక్తి సత్యసాయి. ఇక్కడ చికిత్స పొందిన చిన్నారులు రేపు ఎలాంటి మార్పులు తీసుకొస్తారో సమాజం చూస్తుంది. ఒక లీడర్ తీసుకున్న నిర్ణయం ఈ ప్రాంతానికి, పిల్లల వైద్యానికి ఎంతో మేలు చేస్తోంది. హరీశ్ రావు తీసుకున్న నిర్ణయం, శ్రమ వల్ల ఇంత గొప్ప ఆస్పత్రి ఇక్కడికి వచ్చింది. చైర్మన్ శ్రీనివాస్, ఆయన వైద్య బృందం చేస్తున్న సేవలు వెలకట్టలేనివి' అని విజయ్ దేవరకొండ కొనియాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గుండె చికిత్సలు పొందుతున్న చిన్నారులతో వారిద్దరూ కాసేపు సరదాగా గడిపి ముచ్చటించారు. తనకు హరీష్ రావు అన్న అంటే ఎంతో అభిమానమని, ఆయన్ను 'సిద్ధిపేటకా షేర్' అని సంబోధిస్తూ కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా, నిస్వార్థంగా పిల్లల గుండె జబ్బుల నివారణకు మరియు సమాజ సంక్షేమం కోసం హరీష్ రావు చేస్తున్న కృషి అభినందనీయమని విజయ్ దేవరకొండ కొనియాడారు. పేద పిల్లల గుండె ఆపరేషన్లకు ఆయన అందిస్తున్న సాయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఇలాంటి నాయకులు జనరేషన్‌కు ఒక్కరే ఉంటారని ప్రశంసించారు. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో పాల్గొనడం, హరీష్ రావు చేస్తున్న ప్రజా సేవను ప్రత్యక్షంగా చూడడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని విజయ్ దేవరకొండ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కల్తీ ఆహార పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం తనిఖీలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం సిఎస్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్ కంట్రోలర్ విభాగం, ఫుడ్ సేఫ్టీ విభాగాలు సమన్వయంతో పని చేస్తూ రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల అమలు, నాణ్యతలపై నిరంతరం తనిఖీలు నిర్వహించి ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఉన్న రెండు విభాగాలను ఏకతాటిపై నడిపేందుకు తగిన ప్రతిపాదనలను వారం రోజుల్లోగా సిద్ధం చేయాలని సిఎస్ సూచించారు. దీంతో ఆయా విభాగాలు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అవకాశం ఉందన్నారు. ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధానాన్ని అధ్యయనం చేసి మన రాష్ట్రంలో కూడా తగిన విధంగా అమలు చేసేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన కేసులు, వాటి పురోగతి, సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. సిఎం సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డిజిపి సి.వి.ఆనంద్, సిఎంఒ ప్రిన్సిపల్ సెక్రటరీలు శేషాద్రి, ఎన్.శ్రీధర్, జిఎడి ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీం, అడిషనల్ డిజి(ఇంటెలిజెన్స్) విజయ్ కుమార్, వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా చొంగ్తూ, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, వైద్యశాఖ కమిషనర్ సంగీతా, డ్రగ్ కంట్రోలర్ డిజి అవినాష్ మొహంతి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిజమైన ప్రజానాయకుడు మన రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

నిదర్శనమని కొనియాడారు. కేవలం అధికారుల సలహాలకే పరిమితం కాకుండా, పేదోడి కష్టాలు స్వయంగా తెలిసిన నాయకుడిగా రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో అద్భుతమైన ప్రజాపాలన అందిస్తున్నారని, ప్రకృతి కూడా ఆశీర్వదించేంత మంచి సంకల్పంతో ఆయన నిరంతరం ప్రజల కోసమే పరితపిస్తున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆకలి లేని సమాజమే లక్ష్యంగా కోటి పదిహేను లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, అలాగే 27 లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లో పౌష్టికాహారం అందించడం ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతను చాటుతోందని భట్టి విక్రమార్క వివరించారు. నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్లు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అక్కాచెల్లెమ్మలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ప్రజా సంక్షేమమే అజెండాగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత పాలకుల హయాంలో నిరంతరం భయంతో బతికిన తెలంగాణ ప్రజలకు, నేడు నిజమైన స్వేచ్ఛా స్వతంత్ర జీవనాన్ని ప్రసాదించిన ధీశాలి రేవంత్ రెడ్డి అని డిప్యూటీ సీఎం కొనియాడారు.

# అభివృద్ధి కార్యాక్రమాల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)


అఫర్డ్‌బుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ పై కూడా చూపించాలన్నారు. క్యూర్ పరిధిలో పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలో ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆలోచనల మేరకు రెవెన్యూ , హౌసింగ్ విభాగాల అధికారులు సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీలైనంత త్వరితగతిన పేదలకు ఇళ్లు అందించే విధంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఇప్పటికే ఖరారైన స్థలాలలో పొజిషన్ తీసుకొని ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన కార్యాచరణను వేగవంతంగా రూపొందించాలి. ఇంకా కొన్ని నియోజకవర్గాలలో స్థలాలను గుర్తించి తక్షణమే ఖరారు చేయాలి. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాలకు గాను ప్రతి నియోజకవర్గంలో తొలి విడతలో 500 ఇళ్లు నిర్మిస్తున్నాం. ఈ ఇళ్లకు సంబంధించి టెండర్లను వీలైనంత త్వరలో ఖరారు చేస్తాం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది ఆర్డీవో, 107 తహశీల్దార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్‌కు సంబంధించి రెండు డిఐజి , నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్ 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నాం. ఈ భవనాలన్నీ ఒకే డిజైన్‌లో ఉంటాయన్నారు. ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మిస్తున్నాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఆదా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో సోలార్ పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తాం' అని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి వి.పి. గౌతమ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క గోబెల్స్ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

రూ.4.14 లక్షల కోట్లు మాత్రమే. కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలను కేసీఆర్ అమలు చేశారు. నిధులు లేవని కేసీఆర్ ఏనాడూ సంక్షేమ పథకాలను ఆపలేదు. ఎన్నో చేస్తామని ఆనాడు కాంగ్రెస్ నేతలు బాండ్లు రాసిచ్చారు. కాంగ్రెస్ నేతల అనుభవం స్కామ్‌లు చేసేందుకే ఉపయోగపడుతోందని విమర్శించారు.రాష్ట్ర అప్పులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసత్యాలు చెబుతున్నారని, హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలో లేని అప్పులను ఉన్నట్టుగా చూపిస్తూ కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఎదుర్కొంటున్న వైఫల్యాల నుంచి, తమపై జరుగుతున్న డ్యామేజ్ నుంచి తప్పించుకునేందుకే భట్టి విక్రమార్క ఇప్పుడు కొత్త డ్రామాలకు తెరలేపారని, అందులో భాగమే ఇలా మాట్లాడుతున్నారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలను ఆకట్టుకోవడానికి కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయలేక చేతులెత్తేస్తూ ఇలాంటి కుంటిసాకులను చెబుతున్నారు. ప్రజలను నమ్మించి ఓట్లు రాబట్టుకునేందుకే ఆనాడు గ్యారంటీ కార్డులు పంచారు. తీరా ఇప్పుడు వాటిని అమలు చేయాల్సి వచ్చేసరికి రోజుకో మాట, పూటకో సాకు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు కోపంతో ఊగిపోయినంత మాత్రాన వాస్తవాలు మారిపోవు. ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ఈ విధమైన రాజకీయ ఎత్తుగడలు వేస్తోందని అన్నారు.

# రేవంత్ రెడ్డికి బండి శుభాకాంక్షలు



**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 4:** ప్రజా జీవితంలో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడా కష్టపడి పైకొచ్చినవారే అని అన్నారు. సీఎం రేవంత్ 6 గ్యారంటీలు అమలు చేయాలని కోరారు. సర్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు.హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని కేంద్ర మంత్రి విమర్శించారు. ఇదే జరిగితే తెలంగాణలో హిందువులే మైనారిటీలయ్యే ప్రమాదం ఉందన్నారు. మజ్లిస్‌తో కుమ్మక్కై హిందువుల ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. అధికారులకు ప్రభుత్వం సహకరించడం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సొంతింటి కల సహకారం

**● తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూలై 4:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని నిరుపేదలకు సొంతింటి కల సహకారం అవుతుందని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు శనివారం తొర్రూరు పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు సొంత ఇంటి కలను సాకారం చేసుకోవడం ఎంతో ఆనందదాయకమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. కొత్త ఇంటిలో అడుగుపెట్టిన కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, హౌసింగ్ ఏఈ యామిని, బసన బోయిన రాజేష్, రాజు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యానికి ట్రినిటీ స్కూల్ నుంచి మైక్ సెట్ విరాళం

**● సీఐ మన్మథ్ కుమార్ చేతుల మీదుగా ఆర్టీసీ కంట్రోలర్‌కు అందజేత**

**● సేవాభావాన్ని అభినందించిన పోలీసులు**







**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 4:** ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని చౌటుప్పల్ బస్టాండ్‌లో బస్సుల రాకపోకలు, వేళలను స్పష్టంగా ప్రకటించేందుకు స్థానిక ట్రినిటీ స్కూల్ యాజమాన్యం మైక్ సెట్‌ను అందజేసింది. ఈ మైక్ సెట్‌ను చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ మన్మథ్ కుమార్ చేతుల మీదుగా ఆర్టీసీ కంట్రోలర్ శ్రీ ఆనందరావుకు అందించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీ మన్మథ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో బస్టాండ్‌కు మైక్ సెట్‌ను అందించిన ట్రినిటీ స్కూల్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రయాణికులకు బస్సుల వివరాలు సకాలంలో చేరడంతో పాటు, ఈ సౌకర్యం ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కమ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ, విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా తమ సంస్థ ఎల్లప్పుడూ నిర్వర్తిస్తుందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ శ్రీ కే.వి.బి. కృష్ణారావు, ఆర్టీసీ అధికారులు, పాఠశాల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవునిపల్లిలో 'నా ఓటు నా హక్కు' అవగాహన కార్యక్రమం

**- ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ఫారాలు నింపిన కాంగ్రెస్ నాయకులు**



**తొలి అక్షరం/ఫరూఖ్‌నగర్, జులై 04:** ఫరూఖ్‌నగర్ మండలంలోని దేవునిపల్లి గ్రామంలో శనివారం 'నా ఓటు నా హక్కు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటును బాధ్యతాయుతంగా ఎలా వినియోగించుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సదుల ఆంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు, బీఎల్ఏ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన దేవునిపల్లి బసప్ప, బీఎల్ఓ పాల్గొన్నారు. వారు ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు, మార్పులు, సవరణలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను నింపించి ప్రజలకు అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు సభ్యురాలు సదుల యాదమ్మ, మాజీ వార్డు సభ్యుడు సదుల బాలకృష్ణతో పాటు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 4:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు నారాయణగిరి సంతోష్ -సుప్రజ ల వివాహ రీసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ సొసైటీ చైర్మన్ చల్ల శ్రీపాల్ రెడ్డి, సూరిపల్లి సొసైటీ చైర్మన్ మాదాటి శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ కొల్లి సుబ్బారెడ్డి, కదురు సాంబయ్య ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, బొమ్మరబోయిన రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ వార్డు సభ్యులు ముద్రబోయినశ్రీకాంత్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు బూర్గు నరేష్ అలవాలా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాళేశ్వరానికి కేటీఆర్ రాక

**రాష్ట్ర ప్రభుత్వ కనువిప్పు కోసమే కేటీఆర్ పర్యటన...**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**తొలి అక్షరం/మహాదేవాపూర్, జూలై 4:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవాపూర్ మండలం లోని గోదావరినదిలో వృధాగా పోతున్న నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కన్నెపల్లి పంపుహౌజ్ పర్యటన చేపట్టినట్లు మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. ఈ నెల 05న కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ఆయన కన్నెపల్లి పంపుహౌజ్‌ను సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ బరాజ్



కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలిస్తున్న కేటీఆర్ ఫైల్ ఫోటో

పిల్లర్లు దెబ్బతిన్నాయన్న సాకుతో ప్రభుత్వం రెండేళ్లుగా ప్రాజెక్టులో నీళ్లు ఆపడం లేదన్నారు. మేడిగడ్డ బరాజ్‌కు సంబంధం లేకుండా కన్నెపల్లి పంపుహౌజ్ ద్వారా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని, ప్రతి రోజు ఒక టీఎంసీ నీరు వృదాగా పోతున్నా ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారని అన్నారు. రెండేళ్లుగా ప్రాజెక్టుల్లో నీళ్లు ఆపకపోవడం మూలంగా ఈ ప్రాంతంలో భూగర్భజలాలు అడుగంటి పోయి రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే మాజీ మంత్రి , భిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కన్నెపల్లి పంపుహౌజ్ సందర్శన చేపట్టినట్లు ఆయన వివరించారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# గొలుసు కట్టు చెరువులకు ప్రాణాదారం ఫిరంగి నాలా కాలువ

**● ఒకప్పుడు నాలుగు నియోజకవర్గాల్లో సాగు త్రాగునీటినీ అందించిన ఘనత ● నేడు కబ్జాలకు గురై ధ్వంసమైన ఫిరంగి నాలా కాలువ ● నీటి వనరులను కాపాడి భవిష్యత్ తరాలకు అందిద్దాం-షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ● శంషాబాద్ పట్టణంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసిన - మాజీ ఎమ్మెల్యే**

**తొలి అక్షరం/శంషాబాద్, జులై 04:** శంషాబాద్ మండలంలోని ఫిరంగినాలను కబ్జాకోరుల నుంచి కాపాడాలని ఉద్దేశం ఉద్యమం చేపట్టారు షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు శనివారం శంషాబాద్ మండలంలోని చౌదర్ గూడా, నర్కూడ గ్రామాల మీదుగా ప్రవహించే ఫిరంగినాలను జర్నలిస్టులతో పాటు పరిశీలించారు సంవత్సరాల తరబడి సాగు త్రాగు నీ అందించిన ఫిరంగినాల నేడు కబ్జాకోరులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల కబంధహస్తాల్లో చిక్కుకొని ధ్వంసం అయిపోయిందని ఉన్నారు. ఒకసారి ఈ ఫిరంగిని అలా చరిత్రను పరిశీలించినట్లయితే. నిజాం కాలం నాటి చారిత్రాత్మక ఫిరంగి నాలా (ఫిరంగి కాలువ) కాలగర్భంలో కలిసిపోతోందని. ఈ నాలా మొదటగా షాబాద్ మండలం చందన్‌వల్లి నుంచి



ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వరకు 85 కిలోమీటర్ల మేర.. సుమారు 45 గొలుసుకట్టు చెరువులను కలుపుతూ నిర్మించిన ఈ ప్రాచీన నీటిపారుదల వ్యవస్థ.. రియల్ ఎస్టేట్ కబ్జాలు, కాలుష్యంతో కనుమరుగవుతోంది. ఫిరంగి నాలా చరిత్ర -ప్రాముఖ్యత 1872లో అప్పటి నిజాం పాలకులు.. హైదరాబాద్‌కు తాగునీరందించే ఈసీ నది వరదలను మళ్లించి, పశ్చిమ, వాయవ్య దిశల్లోని గ్రామాలకు సాగు, తాగునీరు అందించడానికి దీన్ని నిర్మించారు. 48 మీటర్ల వెడల్పు, 85 కి.మీ. పొడవుతో, 81 తూములు, కల్వర్టులతో అద్భుతమైన ఇంజనీరింగ్ ప్రమాణాలతో దీన్ని రూపొందించారు. ముఖ్యంగా కబ్జాలు: శంషాబాద్ విమానాశ్రయం పరిసరాలు, ఆదిభట్ల, రావిర్యాల, మంగళ్‌పల్లి మీదుగా సాగే ఈ నాలా ఇరువైపులా భారీగా అక్రమ లేఅవుట్లు వెలిశాయి. 70 అడుగుల వెడల్పు ఉండాల్సిన నాలా.. కబ్జాల వల్ల కొన్ని చోట్ల 15-18 అడుగులకు కుంచించుకుపోయిందనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మురుగు కాలువగా మార్పు చెంది స్వచ్ఛమైన ఈసీ నది జలాలు ప్రవహించాల్సిన ఈ





కాలువలో.. నేడు మురుగునీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు చేరుతున్నాయి. నాలా పూడిక పేరుకుపోవడం, కబ్జాలకు గురికావడంతో వర్షాకాలంలో శంషాబాద్, పరిసర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు నీట మునుగుతున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా శంషాబాద్ చుట్టూ పక్కల ప్రాంతాలను కలుపుకొని 111 జీవో అమల్లో ఉంది కానీ దొడ్డి దారిన అనుమతులు తీసుకొని ఎన్నో వెంచర్లు ఎక్కడ వెలుస్తున్నాయి ఇదే అదునుగా భావించే కొంతమంది వ్యక్తులు భారీ నిర్మాణాలు చేపట్టి ఎంతో చరిత్ర కలిగిన కాలువలను కనుమరుకు చేస్తున్నారు.

# పిలాయిపల్లి కాల్వలో నీటి ప్రవాహానికి అడ్డంకులు



**నాట్ల సీజన్‌లో రైతులకు తీవ్ర ఇబ్బందులు.**


**ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించాలి**

**ఢిల్లి మాధవ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు**

**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 4:** పిలాయిపల్లి కాల్వ ద్వారా చౌటుప్పల్, చిట్యాల, రామన్నపేట మండలాలకు సాగునీరు సక్రమంగా అందక రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాల్వలో గుర్రపు డెక్క (నీటి కలుపు మొక్కలు) పూర్తిగా



పేరుకుపోవడంతో నీటి ప్రవాహం నిలిచిపోయిందని రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా కాల్వ గేట్లను కూడా పూర్తిస్థాయిలో తెరవకపోవడంతో పరిస్థితి మరింత దిగజారిందని తెలిపారు. ప్రస్తుతం వరి నాట్ల సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో కాల్వ నీరు సకాలంలో అందకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగు పనులు ఆలస్యమవడంతో పాటు పంట దిగుబడిపై కూడా ప్రతికూల ప్రభావం



పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే స్పందించి కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించి, గేట్లను పూర్తిగా తెరిచి చౌటుప్పల్, చిట్యాల, రామన్నపేట మండలాలకు సాగునీరు నిరంతరాయంగా అందేలా చర్యలు చేపట్టాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఎస్ఐఆర్‌పై అధికారుల క్షేత్రస్థాయి పర్యటన ...

**ఓటర్ల వివరాల సవరణ,ధృవీకరణపై ప్రత్యేక దృష్టి**

**అదనపు సీఈఓ వెంకటేశ్వర రెడ్డి వెల్లడి**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఎస్ ఐ ఆర్రి ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని 31 డివిజన్ న్యూ శాయంపేట లో అదనపు సి ఈ ఓ వెంకటేశ్వర్ రెడ్డి హన్మకొండ ఆర్డీఓ వెంకటేష్, ఖాజపేట, తహసీల్దార్ సి హెచ్ రాజు, అడిషనల్ త హసిల్దార్ రమేష్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి లతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఓటర్ల జాబితాలో తప్పులు సరిదిద్దడం, కొత్త పేర్ల నమోదు, ధృవీకరణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు సీఈఓ డా. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ...ఎస్ఐఆర్



అనేది ఓటర్ల జాబితాను సంపూర్ణంగా, తప్పులేకుండా రూపొందించే ప్రక్రియ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ లిస్ట్‌లో ఉండేలా, క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతగా పని చేయాలన్నారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఫారం-6, ఫారం-7, ఫారం-8 సేకరణ, ధృవీకరణ పనులను వేగవంతం చేయాలని, అర్హులెవరూ మిగిలిపోకుండా చూడాలని తహసిల్దార్ సిహెచ్ రాజు ఆదేశించారు. రోజువారీ ప్రగతిని సమీక్షించి, సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. బీఎల్ఓలకు అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఓటర్లకు సరైన అవగాహన కల్పించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తి చేసి, నిర్ణీత గడువులోపు నివేదికలు సమర్పించాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శివ, డివిజన్ సూపర్వైజర్ సుదర్శన్, డీసీసీ కార్యవర్గ సభ్యులు మామిండ్ల సురేష్, బి ఎల్ ఓ లు, బి ఎల్ ఎ లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసును ఛేదించిన షాద్‌నగర్ పోలీసులు.. ప్రధాన నిందితుడు అరెస్ట్

### 14 తులాల బంగారం, ఐఫోన్-17 ఎయిర్ స్వాధీనం.. మరో నిందితుడి కోసం గాలింపు

### చోరీ సొమ్ముతో ఐఫోన్ కొనుగోలు.. విచారణలో నిందితుడి సంచలన అంగీకారం




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 04:** షాద్‌నగర్ పట్టణ పరిధిలో ఇటీవల జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు వేగంగా ఛేదించి ప్రధాన నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి సుమారు 14 తులాల బంగారు ఆభరణాలు, ఐఫోన్-17 ఎయిర్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.పోలీసుల కథనం ప్రకారం, జూన్ 22 రాత్రి సాయిబాలాజీ టౌన్‌షిప్‌లోని యెన్నం వీరేందర్ రెడ్డి నివాసంలో తాళాలు పగులగొట్టి దుండగులు 18 తులాల బంగారం, వెండి ఆభరణాలను అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు మొహమ్మద్ సోహెల్ ఖురేషి (26)ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. దొంగిలించిన బంగారాన్ని ఇద్దరు నిందితులు పంచుకున్నట్లు, తన వాటాగా వచ్చిన రెండు బంగారు ఉంగరాలను విక్రయించి వచ్చిన రూ.76 వేలతో హైదరాబాద్ కోటి జగదీష్ మార్కెట్‌లో ఐఫోన్-17 ఎయిర్ కొనుగోలు చేసినట్లు వెల్లడించాడు.నిందితుడి వద్ద నుంచి మూడు తులాల బంగారు గొలుసు, మూడు బంగారు నెక్లెస్‌లు (8.5 తులాలు), ఐదు జతల బంగారు చెవిపోగులు (2.5 తులాలు), ఐఫోన్-17 ఎయిర్ మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.జూలై 4న బంగారు ఆభరణాలను విక్రయించేందుకు వస్తుండగా షాద్‌నగర్ క్రైమ్ టీం, సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసులు సంయుక్తంగా నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.ఈ కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన ఎస్‌ఐలు ఆర్. శ్రీకాంత్ నాయక్, శివరెడ్డి, షాద్‌నగర్ క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్ రవీంద్ర నాయక్, కానిస్టేబుళ్లు కరుణాకర్, సంతోష్, జాకీర్, మోహన్ లాల్, రాజు, రఫీతో పాటు సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసు సిబ్బంది ప్రవీణ్, రాజుల సేవలను డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు. వారి ప్రతిభను గుర్తించి తగిన రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

# కొలువుదీరిన నూతన పిఏసిఎస్ పాలకవర్గం

- నెక్కొండ మండల పిఎసిఎస్ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి
- నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్.








**తొలి అక్షరం/నెక్కొండ జులై 4:** వరంగల్ జిల్లా నెక్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నర్సంపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు దొంతి మాధవ రెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, ఆధ్వర్యంలో ఛైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి . ఛైర్మన్ తో పాటు పాలకవర్గం చింతల వేణు, భూక్యా వనిత, రాయపురం భాస్కర్, కదురు సాంబయ్య, గాజుల కుమారస్వామి, దేసు కుమారస్వామి, కొడటి వెంకటేశ్వరరావు, మాందాటి శ్రీధర్ రావు, పసునూటి లక్ష్మీనారాయణ, మట్ట వెంకటయ్య, కొల్లి వెంకట సుబ్బా రెడ్డి, అలువలా వజ్రమ్మలు బాధ్యతలు స్వీకరించారు.

# జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

- ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ పిలుపు..
- పోస్టర్ ఆవిష్కరించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 04:** విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జులై 10న చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం షాద్‌నగర్ అంబేద్కర్ చౌరస్తాలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలల గుర్తింపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బి-కేటగిరీ సీట్లను కౌన్సెలింగ్ ద్వారానే పారదర్శకంగా భర్తీ చేయాలని, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసి విద్యను ప్రజల హక్కుగా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓలు, డీఈఓలు, లెక్చరర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి జీవో నంబర్లు 7, 8, 9లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన విద్యా హామీలను అమలు చేసి, విద్యా భరోసా కార్డులు, ఉచిత ల్యాప్‌టాప్‌లు అందించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం జూలై 10న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీను నాయక్, విజయ్, రాహుల్, సిద్ధూ, అకేష్, రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి శ్రీ జె జీవన్ కుమార్



**తొలి అక్షరం/కాళేశ్వరం, జూలై 4:** శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ ఆదిముక్తీశ్వర స్వామి వారిని భూపాలపల్లి జిల్లా జడ్జి శ్రీ జె. జీవన్ కుమార్ శనివారం సాయంత్రం దర్శించు కున్నారు.ముద్దుగా వారు ఆలయం చేరుకోగానే ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ ఘన స్వాగతం పలికారు.స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీ జె. జీవన్ కుమార్ గారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి పాడిపశువు మృతి... కన్నీటి పర్వతమైన రైతు ఒగ్గు కృష్ణయ్య



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 04:** ఫరూక్ నగర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన రైతు ఒగ్గుల కృష్ణయ్య కు చెందిన పాడి పశువు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి బలై మరణించడం జరిగింది. ట్రాన్స్ఫార్మర్ కి ఎలాంటి రక్షణ కవచాలు లేకపోవడం వలన మూగజీవులు మేతకు వెళ్లి విద్యుత్ ఘాతానికి బలవుతున్నాయని రైతులు వాపోతున్నారు. తమ జీవనోపాధి అయిన పాడిపశువు మృతి చెందడంతో రైతు ఒగ్గు కృష్ణయ్య కన్నీటి పర్వతమయ్యారు. తమకు ప్రభుత్వం ఆదుకోవాలని కృష్ణయ్య కోరారు.

# మరో భూ పోరాటానికి రైతాంగం సిద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైంది

### దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రైతు సంఘం పిలుపు



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా రైతాంగం మరో భూ పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడ్డి శ్రీనివాస్,రైతు సంఘ నాయకుడు మాచర్ల బాలరాజు పిలుపునిచ్చారు.వరంగల్ నగరంలోని చింతల్ ప్రైవేట్ బ్రిడ్జి జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ...నిజాం నిరంకుశ పాలనలో భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా భూమిలేని పేదలకు భూమి దక్కాలనే లక్ష్యంతో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య తన ప్రాణాలను అర్పించి అమరుడయ్యారని పేర్కొన్నారు.దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ రైతాంగ పోరాటానికి నూతన స్ఫూర్తినిచ్చిందని,ఆయన అమరత్వం అనంతరం వేలాది మంది రైతులు,వ్యవసాయ కార్మికులు ఉద్యమంలో భాగస్వాములై భూస్వాముల ఆధీనంలో ఉన్న వేల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంపిణీ చేసుకున్న చారిత్రక పోరాటాన్ని గుర్తు చేశారు.స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా భూమిలేని పేదల సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని,సాగు చేస్తున్న భూములపై రైతులకు హక్కులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.ప్రభుత్వ,బంజరు,దేవాదాయ,వక్ఫ్ ఇతర ప్రజా భూములను గుర్తించి నిజమైన అర్హులైన భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలను అమలు చేయాలని,రైతులకు గిట్టుబాటు ధరలు,సాగునీరు,నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,రుణ సౌకర్యాలు అందించాలని కోరారు.రైతులు,వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దొడ్డి కొమరయ్య ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొంటూ,భూమి,భుక్తి,విముక్తి లక్ష్యాల సాధన కోసం రైతులు,వ్యవసాయ కార్మికు ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.అవసరమైతే మరో భూ పోరాటాన్ని నిర్మించి భూమిలేని పేదలకు భూమి సాధించుకునే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.తెలంగాణ రైతు సంఘం నాయకులు,రైతులు,వ్యవసాయ కార్మికులు,ప్రజాసంఘాల ప్రతినిధులు,యువజనులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు ఓదెల రాజయ్య సదమల్ల భాస్కర్ వల్లందాస్ కుమార్ చిర్ల రవీందర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చిర్ర రామన్న గౌడ్ నియామకం



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** గ్రేటర్ వరంగల్ పరిధి 1వ,డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ముచ్చర్ల గ్రామానికి చెందిన చిర్ర రామన్న గౌడ్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు.1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన చిర్ర రామన్న గౌడ్ మాట్లాడుతూ...నా ఎన్నికకు సహకరించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రాంరెడ్డి,యూత్ కాంగ్రెస్ హనుమకొండ అధ్యక్షులు దిలీప్ రాజు,నా నియామకానికి సహకరించిన 1వ,డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాల తో కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి దేవాలయం 38వ వార్షికోత్సవం

**● పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని,మాజీ ఎమ్మెల్యే దాస్యం**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం 38వ వార్షికోత్సవాన్ని ఆలయ చైర్మన్ వెంకట నరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వెంకట నరసయ్య మాట్లాడుతూ...ఆలయంను 1988 జులై 2న కాలనీవాసుల సహకారంతో నిర్మించి చిన్న జీయర్ స్వామి సహస్రాలతో స్వామివారిని ప్రతిష్టించామని తెలిపారు. ఆనాటి నుండి ఈనాటి వరకు స్వామివారికి అన్ని ఉత్సవాలన నిర్వహిస్తూ ఘనంగా వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. 38వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బిక్షపతి,సెక్రటరీ వెంకటరమణ,జాయింట్ సెక్రెటరీ శ్రీరామ్,ఫైనాన్స్ సెక్రటరీ రామచంద్రారెడ్డి,భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్డెన్,హౌస్ మాస్టర్‌లపై చర్యలు తీసుకోవాలి



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే (యం జే పి) లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్,హౌస్ ఇన్చార్జి యగు వీరన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ఎం సి పి ఐ (రెడ్ ఫ్లాగ్) పార్టీ జిల్లా కార్యదర్శి సుదమల్ల భాస్కర్ డిమాండ్ చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే ( ఎం జే పి) బాలుర హాస్టల్ లో ఐదవ తరగతి చదువుతున్న నడికుడ మండలం, చర్లపల్లి గ్రామాంకి చెందిన 11 సంవత్సరాల విద్యార్థి బాణవారి గౌతమ్,తండ్రి కృష్ణంరాజు 27 -6 -2026 రోజున హాస్టల్ నుండి వెళ్లిపోవడం జరిగింది వార్డెన్,హౌస్ ఇన్చార్జి ల నిర్లక్ష్యం మూలంగా వసతులు సరిగా లేకపోవడంతో అబ్బాయి అనారోగ్యంగా ఉన్నందున పారిపోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ రంగ పాఠశాలలను ఇలాంటి ఉపాధ్యాయులు నిర్వీర్యం చేస్తున్నారని పిల్లల బాగోగులు చూసుకోకుండా, హాస్టల్లో కనీస వసతులు లేకపోవడంతో అందుకు ఉపాధ్యాయుల నిర్లక్ష్యము ప్రభుత్వ రంగ పాఠశాలలలో చదివే పిల్లల సంఖ్య తగ్గిపోతుందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల,పిల్లలు చదువుకు దూరం అవుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండాలని వార్డెన్,హౌస్ మాస్టర్ లపై చర్యలు తీసుకోవాలని నేడు జెసి కి కలిసి వినతి పత్రం ఇవ్వగానే,సంబంధిత అధికారిని పిలిచి విజిట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిరెడ్డి శ్రీనివాస్,ఎం సి పి ఐ (రెడ్ ఫ్లాగ్ ) పార్టీ జిల్లా కార్యదర్శి సుదమల్ల భాస్కర్,తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఓదెల రాజయ్య,విద్యార్థి గౌతమ్,విద్యార్థి తండ్రి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు

# మహబూబ్ నాయక్ తండ నూతన ఏఈఓను సన్మానించిన సర్పంచ్ బానోత్ మంజుల మిట్టు నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మహబూబ్ నాయక్ తండా కు నూతనంగా వచ్చిన ఏ ఈ ఓ అరవింద్ కి సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ బానోతు మంజుల -మిట్టు మరియు ఉపసర్పంచ్ బట్టు సురేష్, వార్డు సభ్యులు బానోత్ మమత,ఏ,రమేష్ బట్టు సంతోష్,గ్రామపంచాయతీ కరోబార్ భూక్య నరేష్ సిబ్బంది బాబు తదితరులు పాల్గొన్నారు.

# విశాలభారతి హైస్కూల్‌లో ఘనంగా వనమహోత్సవం

**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: కౌన్సిలర్ పాక చిరంజీవి**



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 4:** చౌటుప్పల్ పట్టణంలోని విశాలభారతి హైస్కూల్‌లో శనివారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి హాజరై, పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డితో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పాక చిరంజీవి మాట్లాడుతూ, ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఏడాది వనమహోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రధానోపాధ్యాయులు ముత్యం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలి

**ఆహారంలో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా, శుభ్రమైన వాతావరణంలో వంట వండి వడ్డించాలి: శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో:** విద్యార్థి దశనుండే విద్యార్థులు క్రమశిక్షణ సమయపాలన అలవర్చుకోరని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ సూచించారు. శనివారం శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ పట్టణంలోని అనంతారం మోడల్ స్కూల్, హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రత్యేక అసెంబ్లీ (ప్రార్థన సమయం) లో పాల్గొన్నారు. ఉదయం ప్రార్థన సమయం ముగిసిన అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పాఠశాలలను ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ఈ (జదీూజు) సిలబస్‌లోకి మార్చినందున, విద్యార్థులంతా కనీసం స్కూల్ క్యాంపస్‌లోనైనా ఆంగ్లంలో మాట్లాడటం అలవాటు చేసుకోవాలని ఉత్సాహపరిచారు. అసెంబ్లీ వేదికగా విద్యార్థుల సాధారణ పరిజ్ఞానాన్ని, చదువులో వారి నైపుణ్యాలను కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు, వారిలో నాయకత్వ లక్షణాలు మరియు నైతిక విలువలను పెంపొందించేలా ఉదయం అసెంబ్లీ వేదికలను ఉపయోగించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ముఖ్యమంత్రి అల్పాహార పథకం" లో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ బాలికల హాస్టల్ విద్యార్థులతో కలిసి ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యతను స్వయంగా పరిశీలించడానికి ఎమ్మెల్యే విద్యార్థుల పక్కన కూర్చుని వారితో కలిసి టిఫిన్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల విద్యార్థులకు ఉదయం పూట పౌష్టికాహారంతో కూడిన బ్రేక్‌ఫాస్ట్, పాల పంపిణీని ప్రభుత్వం క్రమబద్ధంగా అమలు చేస్తోందని అల్పాహారం తింటూనే పాఠశాలలో అందుతున్న భోజన సదుపాయాలు, మెనూ అమలు తీరుపై విద్యార్థులతో ముచ్చటించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే ఆహారంలో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా, శుభ్రమైన వాతావరణంలో వండి వడ్డించాలని వంట సిబ్బందిని పాఠశాల యాజమాన్యాన్ని ఎమ్మెల్యే ఆదేశించారు. విద్యార్థులకు భోజనం తయారుచేసే వంటగదిని, బియ్యం, నిత్యావసర సరుకులు భద్రపరిచే స్టోర్ రూమ్‌ను స్వయంగా పరిశీలించారు. వంటగది పరిసరాలు ఎంతవరకు శుభ్రంగా ఉన్నాయో ఎమ్మెల్యే దగ్గరుండి చూశారు. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ, వంట పాత్రలను మరియు పరిసరాలను నిరంతరం శుభ్రంగా ఉంచాలని వంట సిబ్బందికి సూచించారు. స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, కూరగాయలు ఇతర వంట దినుసుల నిల్వలను పరిశీలించారు. పురుగులు పట్టకుండా, నాణ్యమైన సరుకులను మాత్రమే వంటకు ఉపయోగించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన వీక్లీ మెనూ (వారపు భోజన పట్టిక) ప్రకారం విద్యార్థులకు రోజూ గుడ్లు, పౌష్టికాహారం అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వంటగదికి అవసరమైన మౌలిక సదుపాయాలు లేదా సరుకుల సరఫరాలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని వెంటనే పరిష్కరిస్తానని ఉపాధ్యాయులకు, సిబ్బందికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్లాస్‌రూమ్‌లో విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి, పాఠశాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను, మౌలిక వసతుల లోపాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమ సదుపాయాలను తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తానాని అన్నారు..దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన గొప్ప నాయకుల జీవిత విశేషాలను, వారి స్ఫూర్తిదాయక అంశాలను విద్యార్థులకు వివరించారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి దేశ రాష్ట్రపతిగా, అంతరిక్ష శాస్త్రవేత్తగా ఎదిగిన అబ్దుల్ కలాం జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శమన్నారు. విద్యార్థులు చిన్న లక్ష్యాలతో సరిపెట్టుకోకుండా, దేశానికి ఉపయోగపడే గొప్ప కలలు కనాలని, వాటిని నిజం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గొప్ప నాయకులంతా ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని నిలిచారని, విద్యార్థులు కూడా చదువులో వచ్చే చిన్నచిన్న ఇబ్బందులకు వెనకడుగు వేయకుండా పట్టుదలతో ముందడుగు వేయాలని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్మన్ గూగులోత్ జ్యోతి రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పట్టణ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పిఏసిఎస్ నూతన డైరెక్టర్‌గా ఎన్నికైన చింతల వేణు గోపాల్ గౌడ్

**- శుభాకాంక్షలు తెలియజేసిన తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్**





**తొలి అక్షరం/నెక్కొండ జూలై 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల మండల పరిధిలోని చిన్నకొర్పల్ గ్రామం నుండి పి ఎ సి ఎస్ నూతన డైరెక్టర్ గా నియమించబడిన చింతల వేణుగోపాల్ గౌడ్ కు సహాయ సహకారాలు అందించిన నాయకులు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి, యువ నాయకులు దొంతి అవియుక్త్ రెడ్డి కి, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నూతన పిఎసిఎస్ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడియా తిరుమల్ చౌహన్ ల కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే నర్సంపేట నియోజకవర్గ నాయకులకు, నెక్కొండ మండల నాయకులకు, ఈ ఎన్నికకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన చిన్న కొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించి, నాపై ప్రేమాభిమానాలను చాటిన ఆత్మీయులందరికీ పేరు పేరునా శిరస్సు వంచి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మీరు చూపిస్తున్న ప్రేమ, ఆదరణ, అభిమానాలు నాకు మరింత బాధ్యతను పెంచాయి. మీ అందరి ఆశీస్సులు, సహకారం, ఆదరణ ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను. నాపై అపారమైన ప్రేమను కురిపించి, అభినందనలు తెలియజేయాలనుకుంటున్న ప్రతి ఒక్కరికీ మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తూమీ చింతల వేణుగోపాల్ గౌడ్ పిఎసిఎస్ డైరెక్టర్ చిన్న కొర్పుల్.

# వీబీజీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలి

**ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలో అమలు చేయాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనునాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 04:** వీబీజీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షాద్ నగర్ డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఫరూక్నగర్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చించోడు గ్రామ సర్పంచ్ ఆర్ శ్రీనివాస్ ను కలిసి విన్నవించారు ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ చట్టంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన వీబీజీ రామ్ జీ 2026 చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ పేరుతో ఉన్న 2005 చట్టాన్ని కొనసాగించాలని ఫరూక్నగర్ మండలంలోని గ్రామ పంచాయతీలో తీర్మానాలు చేసి విజ్జి రాంజీ పథకాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ఆయన సర్పంచ్కు సూచించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎర్రజెండా పోరాటం వలన వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం కోసం కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికే అనేక మార్పులు చేసిందన్నారు. బడ్జెట్ లో నిధులు తగ్గించిందన్నారు. రెండు ఫోటోలు తీసే విధానం తెచ్చిందన్నారు. వీబీ జీ రాం జీ 2026 చట్టం పేదల పొట్టకొట్టే కార్పొరేట్ శక్తుల బొజ్జ నింపే విధంగా ఉందని ఆరోపించారు. 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటాలకు తల ఒగ్గి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005లో అమల్లోకి తెచ్చినదని, దీని ద్వారా వలసలుతగ్గాయని, గ్రామ యువతకు ఉపాధి దొరికిందని, పని కల్పించకుంటే కోర్టు ద్వారా నష్టపరిహారం అందించే అవకాశం ఉండేదని, గ్రామీణ ఉపాధి కూలీలకు పని దొరికేదని, ప్రతి సంవత్సరం ఈ చట్టానికి నిధులు తగ్గిస్తూ ప్రస్తుతం చట్టాన్ని ఎత్తివేసే పరిస్థితి కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని విబిజి రాంజీ వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్ గార్ అజీవిక మిషన్ గ్రామీణ పేరుతో పథకం తీసుకొచ్చి 60 శాతం కేంద్ర నిధులు 40శాతం రాష్ట్ర నిధులు కొనసాగించాలని 1వ తేదీ నుండే అమలుకు పూనుకున్నదని, గతంలో 90 శాతం కేంద్రం 10 శాతం రాష్ట్రం ఇచ్చేదని, 10 శాతం ఇవ్వలేకనే రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పడేదని, ఇప్పుడు 40 శాతం ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ ఫలితంగా ఈ పథకాన్ని రద్దు చేసే ప్రమాదం ఉ న్నదని, కాబట్టి వి బి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చట్టాలను మార్చడం మానుకోకపోతే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయ మని హెచ్చరించారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా రైతులను కూలీలను ఐక్యం చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఫీల్డ్ అసిస్టెంట్ల మండల సంఘం అధ్యక్షులు రత్నం వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గ్రామస్తులు చించోడుగ్రామ ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి గ్రామస్తు లు గోపాల్ యాదగిరి రాజు గిరిధర్ చిన్నఅంజయ్య సురేష్ వెంకటేష్ బాలరాజ్ ఆంజనేయులు వెంకటేష్ పూల రంగయ్య రఘువీర్ ఆర్ చంద్రయ్య నరేష్ మహేష్ శేఖర్ సంతునాయక్ రామచందర్ రాము ఉమా మహేష్ పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అంటు వ్యాధుల ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో, జూలై 04:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ సూచించారు. శనివారం పట్టణంలోని స్థానిక శాసనసభ్యుల క్యాంప్ కార్యాలయంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అధ్యక్షతన నియోజకవర్గ పరిధిలోగల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల వైద్యాధికారులకు, వైద్య సిబ్బందితో వర్షాకాలంలో సంభవించే వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు కుట్టకుండా పుట్టకుండా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలపై ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, మలేరియా, డెంగ్యూ లాంటి జ్వరాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, గర్భిణీ స్త్రీలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, నమోదు కాగానే ఐరన్ ఫోలిక్ మాత్రలతో పాటు వ్యాక్సినేషన్ ఇవ్వాలని, గర్భిణీ స్త్రీల చెకప్ లతోపాటు, రక్తహీనత గల ప్రమాదకర గర్భిణీ స్త్రీలను గుర్తించి రికార్డు చేసుకొని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించాలని మరియు ఎక్స్పెక్టెడ్ డెలివరీ డేట్ నమోదు చేసుకొని, సాధారణ ప్రసవాలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో గవర్నమెంట్ హాస్పిటల్ ప్రోత్సహించాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా నియోజకవర్గ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర వైద్యాధికారులకు, ఏఎన్ఎంలకు, సూపర్వైజర్లకు సూచన సలహాలు అందించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, మెడికల్ అడ్వైజరీ బోర్డు మెంబర్స్ భీమవరం ప్రకాష్ రెడ్డి, మధుర బోయిన యాకయ్య, ఉమా, పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చిరుమర్తి

**తొలి అక్షరం/రామన్నపేట జులై 4:** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామంలో నిర్వహించిన గంగ దేవమ్మ(గంగాదేవి) జాతరకి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు పోషబోయిన .మల్లేశం ఆలయ ధర్మకర్తలు జోగుల సత్యనారాయణ గంగపుత్ర సంఘం అధ్యక్షులు జోగుల కృష్ణయ్య గ్రామ సర్పంచ్ పులిపలుపుల . సునీత వీరస్వామి ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాసు విక్రమ్మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య మాజీ ఎంపీటీసీలు పున్న. వెంకటేశం ఎండి ఆమేర్జిల్లా నాయకులు కన్నెబోయిన. బలరాం నల్ల స్వామి ఉపసర్పంచ్ నీల నరసింహ మాజీ ఉపసర్పంచ్ బత్తుల. మహేష్ ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల. వెంకన్న జోగుల సత్యనారాయణ అనంత చారి ఆవుల నరేందర్ ఆవుల శ్రీధర్ రెమడాల వెంకన్న బత్తిని నాగరాజు కొమ్ము .మచ్చ గిరి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నూతన నెక్కొండ, రెడ్లవాడ,సూరిపల్లి, పిసిఎస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు

### - టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 4:** వరంగల్ జిల్లా నెక్కొండ రెడ్లవాడ , సూరిపల్లి, పరిధిలో నూతనంగా సోసైటీ చైర్మన్లు గా ఎన్నిక కాబడిన చల్లా శ్రీపాల్ రెడ్డి, ఆవుల శ్రీనివాస్,మాదటి శ్రీనివాస్ లకు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శాలువా తో సత్కరించి పూల బొకే అందచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అత్యధిక అడ్మిషన్ సాధించిన ఏకైక ప్రభుత్వ పాఠశాల జడ్పీహెచ్ఎస్ ఇంద్రపాలనగరం




**తొలి అక్షరం/రామన్నపేట జులై 4:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026 -27 విద్యా సంవత్సరంలో జిల్లాలో అత్యధిక అడ్మిషన్ సాధించిన ఏకైక ప్రభుత్వ పాఠశాల జడ్పీహెచ్ఎస్ ఇంద్రపాలనగరం. ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్ ఉపాధ్యాయులు ఐక్యమత్యంతో ఈ విద్యా సంవత్సరం 60 అడ్మిషన్స్ సాధించడం జరిగినది. 60వ అడ్మిషన్ వచ్చిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థికి వారి తల్లిదండ్రులకి స్వాగతం పలికి మా పాఠశాలపై నమ్మకంతో చేర్పించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయమని విద్యార్థులను చదువుతోపాటు క్రమశిక్షణతో మంచిగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. 2024 -2025 విద్యా సంవత్సరంలో మొత్తం పాఠశాల విద్యార్థుల సంఖ్య 111 ఉండగా 2025- 26 సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 124 చేరింది. 2026- 27 విద్యా సంవత్సరంలో ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్ ప్రోత్సాహంతో ఉపాధ్యాయులు ఐకమత్యంతో ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనాన్ని తల్లిదండ్రులకు వివరించడం జరిగినది. గత రెండు సంవత్సరాలుగా ఇంద్రపాలనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో 100% రిజల్ట్ తీసుకురావడం మండలంలో పాఠశాల విద్యార్థికి ఉత్తమ ర్యాంకు రావడం తో తల్లిదండ్రులు విద్యార్థులకు నాణ్యమైన విద్య తమ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అందించడం జరుగుతుంది అని. ప్రభుత్వ పాఠశాల పై నమ్మకం ఉంచి ఈ విద్యా సంవత్సరం 60 అడ్మిషన్స్ ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ చేయిం చడం జరిగినది. ఈ విద్యా సంవత్సరం యాదాద్రి జిల్లాలో అత్యధిక అడ్మిషన్ సాధించిన ఏకైక ప్రభుత్వ పాఠశాల ఇంద్రపాలనగరం జడ్పిహెచ్ఎస్ గా ఉండ దం చాలా గొప్ప విషయం.కొసమెరుపు ఏమనగా.... ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావడంలో ప్రధానోపాధ్యాయుడు కోటగిరి శేఖర్ మండలంలో జిల్లాలో ముందు వరుసలో ఉన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..: దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 4:** రామన్నపేట మండలం దుబ్బాక గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండాల నరసింహ గౌడ్ తండ్రి గుండాల కృష్ణయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గట్టు నరేందర్, మాజీ వార్డ్ మెంబర్ బత్తుల రమేష్, సుందర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ గుండాల శివ, శాంతి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించిన న్యాయ సేవ అధికార సంస్థ




**తొలి అక్షరం/రామన్నపేట జూలై 4:** రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మిగిస్ట్రేట్ వి. రత్న కుమారి మాట్లాడుతు విద్యార్థిని, విద్యార్థులు చట్టాల పట్ల అవగాహనా కలిగి ఉండాలని వివిధ చైల్డ్ లేబర్ యాక్ట్, పోక్సో యాక్ట్, బాల్య వివాహ ల పై, మరియు మైనర్స్ డ్రైవింగ్ చేయడం. తదితర అంశాల పై పూర్తి అవగాహనా కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రామన్నపేట అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ యాదాసు యాదయ్య అధ్యక్షులు గా, ఈ కార్యక్రమం లో సీనియర్ అడ్వకేట్స్ నకిరేకంటి మొగులయ్య, పాల్వంచ జగతయ్య, సతీష్ రెడ్డి. పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్, కోర్ట్ సిబ్బంది ఎండీ థౌసిఫ్, భార్గవ్, పోలీస్లు రామాచారి, నరేష్. పాఠశాల స్టాఫ్ విద్యార్థుల పాల్గొన్నారు.

# రామన్నపేటలో వైభవంగా శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**తొలి అక్షరం/రామన్నపేట జులై 4:** పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భూ లీలా సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు కనులపండువగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా జెల్లా రజనీ - వెంకటేశు దంపతులు స్వామివారి మూలమూర్తులకు పట్టు వస్త్రాలను అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన పవిత్ర హోమ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి పూజా కార్యక్రమాల్లో మరియు హోమంలో సర్పంచ్ గరిక రాధిక నత్యనారాయణ, ఉపసర్పంచ్ వెూటే రమేష్,ఆలయ చైర్మన్ ఉపేందర్ జానకి,కొంపల్లి సుమలత సురేష్ ,సిద్ధం లక్ష్మీబాయి లింగయ్య,రాపోలు రాజశేఖర్, మిరియాల కవిత వెంకటయ్య, మిర్యాల జయమ్మ రమేష్, చంద్రగిరి పుష్ప నరసింహ, బొడ్డు శంకరయ్య, జింకల నరసింహ, దొంత యాదగిరి, అలిసేరు వంశీ, జ్యోతి, ఇంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేట నా జీవితంలో ఒక భాగం..







### డాక్టర్ వీరన్న, డాక్టర్ నాగేశ్వరరావు

**తొలి అక్షరం/రామన్నపేట జులై 4:** రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ నందు విధులు నిర్వహించి బదిలీపై వెళ్లినడాక్టర్స్ ని నర్సులని వివిధ స్థాయి ఉద్యోగులను డాక్టర్స్ బృందం ఘనంగా సన్మానించడం జరిగినది. అనంతరం డాక్టర్ వీరన్న మాట్లాడుతూ. డాక్టర్ గా తన మొదటి ప్రాక్టీస్ రామన్నపేట మండలాన్ని ఎంచుకోవడం ఒక ప్రాక్టీస్ క్లీనింగ్ నుంచి ఒక కాంట్రాక్ట్ డాక్టర్ గా ఈ ప్రాంతం నన్ను తన ఒడిలో పెట్టుకొని చూసుకుంది. అనంతరం ఒక ప్రభుత్వ డాక్టర్ గా మొదటి అపాయింట్మెంట్ కూడా రామన్నపేట ఏరియా హాస్పిటల్ తనని కడుపులో పెట్టుకొని ఈ ప్రాంత ప్రజలు స్వాగతించడం చాలా గొప్ప విషయమని. 2004 నుంచి 2026 వరకు రామన్నపేట ప్రాంతం ఒక సాధారణ డాక్టర్ నుంచి ఒక సూపరింటెంట్ స్థాయికి తీసుకురావడం చాలా గొప్ప విషయమని. డాక్టర్స్ బృందం వివిధ స్థాయిలో ఉన్న ఉద్యోగుల బృందం తన మాటను గౌరవించి రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ ను జిల్లాలో ఉత్తమ హాస్పిటల్ గా రాష్ట్రంలో మంచి హాస్పిటల్ గా పేరు తీసుకురావడం లో ప్రతి ఒక్కరి కృషి ఉంది అని తెలిపినారు. ఉద్యోగరీత్యా ఉద్యోగులకు బదిలీలు సాధారణంగానే ఈ ప్రాంత ప్రజలు రామన్నపేట ఏరియా హాస్పిటల్ ఈ ప్రాంతం తన జీవితంలో ఒక భాగం అని తెలిపినారు. డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ. ఈ ప్రాంతంలో ఒక సర్జన్ గా సేవలు అందించడం ఈ ప్రాంత ప్రజలకు తన యొక్క సర్వీస్ అందించడం చాలా ఆనందంగా ఉంది అని. తనతోటి డాక్టర్స్ బృందం వివిధ రకాల ఉద్యోగస్తుల బృందం తనని ఇంత గొప్పగా సన్మానించడం. ఈ ప్రాంత ప్రజలు ఒక గొప్ప సర్జన్ గా అభిమానించడం చాలా ఆనందంగా ఉంది అని. ఒక డాక్టర్ గా ఈ ప్రాంత ప్రజలకు ఉత్తమమైన సర్వీస్ అందించడం చాలా గొప్ప విషయమని ఈ ప్రాంతం ఈ ప్రజలు ఈ రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ తన జీవితంలో ఒక భాగం అని తెలిపినారు.



# అంతర్జాతీయ క్రికెట్‌లోకి వైభవ్ అరంగేట్రం



ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. ఐపీఎల్‌తో పాటు, ఇండియా ఏ తరఫున సత్తాచాటిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ .. టీమిండియా తరఫున అరంగేట్రం చేశాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టీ20 మ్యాచ్‌లో అతడు టీమిండియా క్యాప్ అందుకున్నాడు. తిలక్ వర్మ చేతుల మీదుగా వైభవ్ సూర్యవంశీ భారత జట్టు క్యాప్ అందుకున్నాడు. ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్.. తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. వైభవ్ సూర్యవంశీ 15 ఏళ్ల 99 రోజుల వయసులో టీమిండియా తరఫున అరంగేట్రం చేశాడు. దీంతో భారత్ తరఫున డెబ్యూ చేసిన అతి పిన్న వయస్కుడిగా ఈ బుడ్డోడు రికార్డు క్రియేట్ చేశాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. దీంతో ఇవాళ్టి మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లాలని ఇరు జట్లూ భావిస్తున్నాయి. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. సంజూ శాంసన్ ప్లేసులో వైభవ్ తుది జట్టులోకి వచ్చాడు. దీంతో సంజూ బెంచ్‌కే పరిమితమయ్యాడు. కాగా ఐర్లాండ్‌తో టీ20 సిరీస్ సహా.. ఇంగ్లాండ్‌తో తొలి టీ20లో సంజూ శాంసన్ విఫలమయ్యాడు. దీంతో అతడిని తప్పించి.. వైభవ్ సూర్యవంశీని జట్టులోకి తీసుకోవాలని డిమాండ్‌లు వినిపించాయి. కానీ మేనేజ్‌మెంట్ మాత్రం సంజూపై విశ్వాసం ఉంచింది. కానీ రెండో టీ20లో మాత్రం చోటు కల్పించింది. దీంతో క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. తుది జట్లు ఇవే:భారత్: వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, తిలక్ వర్మ, శివమ్ దూబె, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి ఇంగ్లాండ్: ఫిల్ సాల్ట్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్ (కెప్టెన్), టామ్ బాంటన్, విల్ జాక్స్, సామ్ కర్రన్, డాసన్, ఆదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్

# కేప్ వెర్డేపై అర్జెంటీనా విజయం



## ● ఆగని మెస్సీ రికార్డుల మోత

ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ రికార్డుల మోత మోగించాడు. అటు గోల్స్‌తో పాటు ఆడిన మ్యాచ్‌ల పరంగా సరికొత్త మైలురాళ్లను అందుకున్నాడు. రెండు వేర్వేరు ఫిఫా వరల్డ్ కప్ ఎడిషన్లలో ఏడు చొప్పున గోల్స్ సాధించిన తొలి ఫుట్‌బాలర్‌గా మెస్సీ నిలిచాడు. 2022 ఖతార్ వరల్డ్ కప్‌లో 7 గోల్స్ చేసిన మెస్సీ, ఇప్పుడు 2026 టోర్నమెంట్‌లో కూడా అదే జోరును ప్రదర్శిస్తున్నాడు. అలాగే, ఫిఫా టోర్నమెంట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా నిలిచాడు. శనివారం అర్జెంటీనాతో ఆఫ్రికన్ దేశం కేప్ వెర్డే జట్టు తలపడింది. ఈ మ్యాచ్‌లో ఆడటం ద్వారా మెస్సీ ఈ ఫీట్‌ను సాధించాడు. ప్రపంచకప్‌లో అతనికి ఇది 30వ మ్యాచ్. ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో వరుసగా ఎనిమిది మ్యాచ్‌లలో గోల్స్ చేసిన మొదటి ఆటగాడిగా మెస్సీ మరో చరిత్ర సృష్టించాడు.

29వ నిమిషంలో మెస్సీ చేసిన గోల్‌తో ఈ అరుదైన ఫీట్‌ను అందుకున్నాడు. ఈ తాజా గోల్‌తో ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో మెస్సీ ఖాతాలో మొత్తం 20 గోల్స్ చేరాయి. 2022లో ఖతార్ వేదికగా జరిగిన ప్రపంచకప్‌లో అర్జెంటీనాను విజేతగా నిలిపిన మెస్సీ, వరుసగా రెండోసారి ప్రపంచ టైటిల్‌ను కైవసం చేసుకునే దిశగా జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. ప్రస్తుత టోర్నమెంట్‌లోనూ తన అసాధారణమైన విజన్, అనుభవం, గోల్స్ చేసే నైపుణ్యంతో అర్జెంటీనాను నాకౌట్ దశకు చేర్చాడు. ఈ ప్రపంచకప్ 'గోల్డెన్ బూట్' రేసులో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ మ్యాచ్ కేవలం లియోనెల్ మెస్సీకి మాత్రమే కాకుండా, అర్జెంటీనా కోచ్ లియోనెల్ స్కలోనీకి కూడా అత్యంత ప్రత్యేకమైనది. 2018లో అర్జెంటీనా జాతీయ జట్టు మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన స్కలోనీ, కోచ్‌గా 100వ అంతర్జాతీయ మ్యాచ్ మైలురాయిని చేరుకున్నారు. స్కలోనీ మార్గదర్శకత్వంలోనే అర్జెంటీనా కోపా అమెరికా, ఫిఫా ప్రపంచకప్ వంటి ప్రతిష్టాత్మక టోర్నీలను గెలుచుకుంది. అర్జెంటీనా, కేప్ వర్డె మధ్య జరిగిన రౌండ్ ఆఫ్ 32 పోరు అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. మ్యాచ్ ప్రారంభం నుంచి అర్జెంటీనా ఆధిపత్యం ప్రదర్శించగా, మెస్సీ 29వ నిమిషంలో గోల్ కొట్టి జట్టును 1-0తో ఆధిక్యంలోకి తీసుకెళ్లారు. ఈ కీలక పోరులో కేప్ వెర్డే జట్టుపై అర్జెంటీనా 3-2 తేడాతో విజయం సాధించింది. దీంతో ఫిఫా ప్రపంచ కప్ రౌండ్ ఆఫ్ 16కు దూసుకెళ్లింది. ఈ రౌండ్ ఆఫ్ 32 నాకౌట్ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా 'రౌండ్ ఆఫ్ 16' (ప్రీ-క్వార్టర్స్) దశకు అర్హత సాధిస్తుంది. డల్లాస్‌లో జరిగిన మరో ఉత్కంఠభరిత నాకౌట్ పోరులో ఆస్ట్రేలియా జట్టును పెనాల్టీ షూటౌట్‌లో ఓడించి ఆఫ్రికన్ దిగ్గజం ఈజిప్ట్ ఇప్పటికే రౌండ్ ఆఫ్ 16కు చేరుకుంది. కాబట్టి ఈ మ్యాచ్‌లో గెలిచిన అర్జెంటీనా జట్టు తదుపరి రౌండ్‌లో క్వార్టర్ ఫైనల్ బెర్తు కోసం ఈజిప్ట్‌తో తలపడాల్సి ఉంటుంది.

# శివమ్ దూబేను ఎదుర్కోవడం ఇంగ్లాండ్‌కు పెద్ద సవాలే



భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న టీ20 సమరం క్రికెట్ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. తొలి మ్యాచ్‌లో వర్షం పడటంతో ఫలితం తేలకపోయినప్పటికీ, టీం ఇండియా హిట్టర్ శివమ్ దూబే ఆడిన మెరుపు ఇన్నింగ్స్ ఇంగ్లాండ్ శిబిరంలో వణుకు పుట్టించింది. ఈ నేపథ్యంలో రెండో టీ20కి ముందు ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. సెస్టర్లీ స్ట్రీట్ వేదికగా జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ప్రారంభంలోనే ఆరు పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయంలో అభిషేక్ శర్మ, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. అయితే, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఆల్‌రౌండర్ శివమ్ దూబే ఇంగ్లాండ్ బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డాడు. కేవలం 21 బంతుల్లోనే 2 ఫోర్లు, 3 అద్భుతమైన సిక్సర్లతో 42 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దూబే మెరుపు దాడి వల్లే భారత్ నిర్ణీత ఓవర్లలో 189 పరుగుల భారీ స్కోరు సాధించగలిగింది. పిచ్ పరిస్థితులను బట్టి చూస్తే అంతటి భారీ లక్ష్యాన్ని ఛేదించడం ఇంగ్లాండ్‌కు అసాధ్యమని, కేవలం వర్షం వల్ల మ్యాచ్ రద్దు కావడంతోనే ఇంగ్లాండ్ ఓటమి నుంచి తప్పించుకుందని క్రికెట్ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. దూబేకు స్పిన్ బౌలింగ్‌ను చీల్చి చెండాడటంలో అద్భుతమైన రికార్డు ఉంది. ఐపీఎల్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్‌లోనూ అతను స్పిన్నర్లపై విరుచుకుపడతాడు. ఈ విషయం తెలిసి కూడా తొలి మ్యాచ్‌లో చివరి ఓవర్లలో ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ స్పిన్నర్లను రంగంలోకి దించి పెద్ద తప్పే చేశాడు. దూబే ఆ స్పిన్ బౌలింగ్‌ను ఉతికారేస్తూ సిక్సర్ల వర్షం కురిపించాడు. ఈ వ్యూహాత్మక లోపాన్ని ఇంగ్లాండ్ కెప్టెన్ స్వయంగా అంగీకరించక తప్పలేదు. రెండో టీ20 మ్యాచ్ ప్రారంభానికి ముందు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో హ్యారీ బ్రూక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీం ఇండియా టాప్ ఆర్డర్ బ్యాటర్ల కంటే కూడా శివమ్ దూబేపైనే తాము ఎక్కువ దృష్టి పెట్టాల్సి ఉందన్నాడు. "తొలి మ్యాచ్‌లో దూబేను తక్కువ అంచనా వేసి తప్పు చేశాం, మా వ్యూహం బెడసికొట్టింది. అతని వల్లే మా ముందు భారీ లక్ష్యం నిలిచింది. కానీ, రెండో టీ20లో ఆ తప్పును పునరావృతం చేయం. దూబేను కట్టడి చేయడానికి ప్రత్యేక వ్యూహాలు రచిస్తున్నాం" అని బ్రూక్ తెలిపాడు. అలాగే తమ బౌలింగ్ విభాగంలో కూడా రెండు కీలక మార్పులు చేస్తున్నట్లు స్పష్టం చేశాడు.




# వాళ్లిద్దరి కెరీర్ త్వరగా ముగుస్తుంది!

## ● లెజెండరీ కెప్టెన్ కపిల్ దేవ్

ప్రస్తుతం టీమిండియా ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌తో బిజీగా ఉంది. ఐర్లాండ్‌పై రెండు టీ20ల సిరీస్ ఓడిపోయిన తర్వాత.. పటిష్టమైన ఇంగ్లాండ్‌పై గెలిచి పరువు నిలబెట్టుకోవాలని యంగ్ టీమిండియా తహతహలాడుతోంది. ఇప్పటికే తొలి టీ20 వర్షం కారణంగా రద్దు అయింది. ఇక ఈ రోజు (జూలై 4) రెండో టీ20 జరగనుంది. ఈ క్రమంలోనే టీమిండియా దిగ్గజ మాజీ క్రికెటర్, 1983 వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్ కపిల్ దేవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీమిండియా స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వయసు గురించి ఎవరు మాట్లాడాల్సిన అవసరం లేదని అన్నారు. వాళ్లిద్దరూ పరుగులు చేస్తున్నంత కాలం వారి వయసు గురించి చర్చ అనవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే కెరీర్ చివరి దశకు వచ్చిన తర్వాత వయసు రిత్యా వారి ఫిట్‌నెస్, ఫామ్ వేగంగా పడిపోతుందని పేర్కొన్నారు. అలా చూస్తే వారి కెరీర్ ఎక్కువ రోజులు కొనసాగే అవకాశం లేదని, దాని కోసం పెద్దగా చర్చ అవసరం లేదనే ఉద్దేశంతో కపిల్ దేవ్ మాట్లాడినట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలనే టార్గెట్‌తో ఉన్నారు. మరి అది ఎంత వరకు సాధ్యం అవుతోందో చూడాలి. ప్రస్తుతం అయితే ఈ నెల 14 నుంచి ఇంగ్లాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం వారిద్దరూ రెడీ అవుతున్నారు. ఇప్పటికే అలీబాగ్‌లో విరాట్ కోహ్లీ ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టేశాడు. రోహిత్ కూడా ఈ సిరీస్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. ఇద్దరికీ ఇంగ్లాండ్‌లో మంచి రికార్డులు ఉన్నాయి. పైగా వారికి ఉన్న అనుభవంతో ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో కచ్చితంగా రాణిస్తారని క్రికెట్ అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# వైభవ్ సూర్యవంశీని ఓదార్చిన సంజూ శాంసన్!




ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న టీమిండియా..వర్షం కారణంగా రద్దయిన తొలి టీ20లో మోస్తారు ప్రదర్శన కనబర్చింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మరికొద్ది సేపట్లో మాంచెస్టర్ వేదికగా ప్రారంభమయ్యే రెండో టీ20లో బరిలోకి దిగనుంది. ఈ మ్యాచ్ కోసం టీమిండియా అన్ని విధాల సిద్దమైంది. ముఖ్యంగా భారత బ్యాటర్లు నెట్స్‌లో ముమ్మర సాధన చేశారు. ఈ సిరీస్ నేపథ్యంలో టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఈ 15 ఏళ్ల కుర్రాడు అంతర్జాతీయ అరంగేట్రం కోసం సిద్దంగా ఉన్నాడు. అభిమానులు కూడా వైభవ్ అరంగేట్రం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, అతనికి తుది జట్టులో అవకాశం రావడానికి మరికొంత సమయం పడుతుందని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హింట్ ఇచ్చారు. ప్రాక్టీస్ సెషన్‌లో వయసులో చాలా చిన్నవాడైన వైభవ్ సూర్యవంశీని జట్టులోని సీనియర్ ఆటగాళ్లు ఎంతో గారాబంగా చూసుకుంటున్నారు. అయితే శనివారం ఉదయం జరిగిన నెట్ ప్రాక్టీస్ సెషన్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. టీమిండియా టాపార్డర్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్ నెట్స్‌లో సుదీర్ఘ సమయం పాటు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశారు. దాంతో వైభవ్ సూర్యవంశీకి బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసేందుకు తగిన సమయం దొరకలేదు. ప్రాక్టీస్‌కు కూడా అవకాశం రాకపోవడంతో వైభవ్ సూర్యవంశీ తీవ్ర నిరాశకు గురయ్యాడు. నెట్స్ బయట ఒంటరిగా కూర్చొని విచారంగా కనిపించాడు. వైభవ్ నిరాశను గమనించిన సంజూ శాంసన్ వెంటనే అతని వద్దకు వెళ్లి ఓదార్చాడు. అతని భుజంపై చేయి వేసి ప్రేమగా మాట్లాడాడు. 'తమ్ముడూ.. అవకాశం రాలేదని బాధపడకు.. నీ సమయం కచ్చితంగా వస్తుంది. అప్పుడు నిన్ను ఎవరూ అడ్డుకోలేరు. ఎంతసేపైనా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయవచ్చు. ఎప్పుడూ నవ్వుతూ ఉండు.'అని సంజూ శాంసన్ ధైర్యం చెప్పాడు. అంతేకాకుండా, 15 ఏళ్ల చిన్న వయసులోనే టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకోవడం ఒక గొప్ప అవకాశమని శాంసన్ గుర్తుచేశాడు. ఈ అద్భుతమైన క్షణాలను ఆస్వాదించాలని, ఇక్కడి అనుభవం జీవితాంతం గుర్తుంటుందని సలహా ఇచ్చాడు.

# గౌరవ్ రెడ్డి విధ్వంసకర శతకం




తెలంగాణ టీ20 ప్రీమియర్ లీగ్(టీజీ20) టోర్నీలో మరో శతకం నమోదైంది. అనురాగ్ నల్గొండ నైట్స్ ఓపెనర్, హైదరాబాద్ కుర్రాడు గౌరవ్ రెడ్డి(47 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్స్‌లతో 101 నాటౌట్) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. టీ20ల్లో గౌరవ్ రెడ్డికి ఇదే తొలి సెంచరీ. శుక్రవారం ఉప్పల్ స్టేడియం వేదికగా మెదక్ ఫాల్కన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గౌరవ్ రెడ్డి ఈ ఫీట్ సాధించాడు. అతని సెంచరీ ధాటికి అనురాగ్ నల్గొండ నైట్స్ 8 వికెట్ల తేడాతో మెదక్ ఫాల్కన్స్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 180 పరుగులు చేసింది. విక్రమ్ నాయక్(31 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48 నాటౌట్), వరుణ్ ఎర్రమ్(29 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 44 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. శ్రుంజిత్ రెడ్డి(30), రవి తేజ(33) దూకుడుగా ఆడారు. నల్గొండ బౌలర్లలో రక్షణ్ రెడ్డి, అనికేత్ రెడ్డి, ఇయాన్ సతని తలో వికెట్ తీసారు. అనంతరం అనురాగ్ నల్గొండ నైట్స్ 16.3 ఓవర్లలో 2 వికెట్లకు 181 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. గౌరవ్ రెడ్డితో పాటు జశ్వత్ మోతే(34), కెప్టెన్ రాహుల్ బుద్ధి(20 నాటౌట్) రాణించారు. మెదక్ ఫాల్కన్స్ బౌలర్లలో మధుకర్ మన్నె, అర్జున్ గొర్రపల్లి తలో వికెట్ తీసారు. ఈ టోర్నీలో ఇప్పటి వరకు 6 మ్యాచ్‌లు ఆడిన అనురాగ్ నల్గొండ నైట్స్ 4 విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు మెదక్ ఫాల్కన్స్ వరుసగా 5 మ్యాచ్‌ల్లో ఓడి పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. తిలక్ వర్మ సారథ్యంలో తొలి మ్యాచ్‌లో గెలిచిన మెదక్ ఫాల్కన్స్.. ఆ తర్వాత ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. తిలక్ శతకంతో ఆ జట్టుకు అద్భుతమైన ఆరంభం అందించినా.. అతని గైర్హాజరీలో మెదక్ బలహీనంగా మారిపోయింది. 5 మ్యాచ్‌లకు 5 గెలిచిన హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ 10 పాయింట్స్‌తో టేబుల్ టాపర్‌గా కొనసాగుతోంది. ఐదు మ్యాచ్‌ల్లో మూడేసి విజయాలు సాధించిన కరీం నగర్, రంగారెడ్డి, ఖమ్మం వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నాయి. టాప్-4లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించనుండగా.. జులై 12న జరిగే ఫైనల్‌తో ఈ టోర్నీకి తెరపడనుంది.

# 10న విడుదలవుతున్న లెనిన్

## నేడు తిరుపతిలో ప్రీ రిలీజ్ ఈవెంట్




అక్కినేని అఖిల్ హీరోగా, అందాల తార భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించిన చిత్రం 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూలై 10న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అఖిల్ కెరీర్‌లో ఎంతో కీలకంగా భావిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలలో మరింత వేగవంతం చేసింది. ఇప్పటికే విడుదలైన 'లెనిన్' ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా యాక్షన్, ఎమోషన్స్, నాగార్జున వాయిస్ ఓవర్‌తో రూపొందిన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ తేదీ, వేదికను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. జూలై 5న తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్స్‌లో లెనిన్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను చిత్ర యూనిట్ ఘనంగా నిర్వహించనుంది. ఈ ఈవెంట్‌కు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

# నేనూ కాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నా

నటి పరిణీత బోర్తకుర్



సినీ ఇండస్ట్రీలో కాస్టింగ్ కౌచ్‌పై ఎన్నో ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. చాలామంది భయంతో బయటకు చెప్పకుండా మౌనం పాటిస్తుంటే, కొంతమంది మాత్రం సమయం వచ్చినప్పుడు తాము ఎదుర్కొన్న చేదు అనుభవాలను ధైర్యంగా పంచుకుంటున్నారు. తాజాగా ప్రముఖ నటి పరిణీత బోర్తకుర్ కూడా తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన ఒక షాకింగ్ సంఘటనను బయటపెట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పరిణీత బోర్తకుర్ సౌత్ సినీ ఇండస్ట్రీలో తనకు ఎదురైన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. సినీ రంగంలో చేదు అనుభవాలు తాను కూడా ఎదుర్కొన్నానని ఆమె స్పష్టం చేశారు. అయితే ఈ పరిశ్రమలో ఒక మంచి విషయం కూడా ఉందని, ఒక వ్యక్తి అనుమతి లేకుండా ఎవరూ ఏమీ చేయలేరని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో మన ప్రవర్తన కూడా కీలకంగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తన కెరీర్ ప్రారంభ దశలో ఒక దక్షిణాది సినిమా కోసం తన ఫొటోలు షార్ట్‌లిస్ట్ అయ్యాయని సమాచారం వచ్చిందని పరిణీత చెప్పారు. ఆ తర్వాత ఆఫీస్‌కు వెళ్లగా అక్కడ మరికొందరు అభ్యర్థులు కూడా ఉన్నారని తెలిపారు. కొంతసేపటి తర్వాత తననే హీరోయిన్‌గా ఎంపిక చేశామని చెప్పి ఒప్పందంపై సంతకం చేయాలని కోరారని వివరించారు. ఆ సమయంలో అంతా సాధారణంగానే అనిపించిందని, సినిమా అవకాశం రావడంతో ఆనందపడ్డానని గుర్తు చేసుకున్నారు. అయితే ఆ తర్వాత జరిగిన సంఘటన మాత్రం తన జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనిదని ఆమె చెప్పారు. మొదట తన శరీర కదలికలు తెలుసుకోవాలని దర్శకుడు చెప్పడంతో డ్యాన్స్‌కు సంబంధించిన విషయమే మాట్లాడుతున్నారని భావించానని తెలిపారు. కానీ వెంటనే మన ఇద్దరి మధ్య శారీరక సంబంధం ఉండాలని కోరుకుంటున్నానని అతను చెప్పడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యానన్నారు. అప్పటికి తన వయసు కేవలం 21 ఏళ్లు మాత్రమేనని, భయంతో గుండె వేగంగా కొట్టుకోవడం మొదలైందని చెప్పారు. వెంటనే అక్కడి నుంచి లేచి నిలబడి తాను ఆ సినిమా చేయనని చెప్పి బయటకు వచ్చేశానని వెల్లడించారు.ఆ సంఘటన తర్వాత వెంటనే తన తండ్రికి ఫోన్ చేసి జరిగిన విషయం మొత్తం చెప్పానని పరిణీత తెలిపారు. తన తండ్రి కూడా సినిమా అవసరం లేదని, వెంటనే ఇంటికి వచ్చేయమని చెప్పారని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆ దర్శకుడు ఫోన్ చేసి ఈ విషయం బయటకు చెప్పొద్దని, తాను కుటుంబానికి పెద్దవాడినని వేడుకున్నాడని వెల్లడించారు. సినిమాలో మంచి పాత్ర ఇస్తానని చెప్పినా, అలాంటి వ్యక్తితో కలిసి పనిచేయడం తనకు ఇష్టం లేదని స్పష్టం చేసి ఆ అవకాశాన్ని పూర్తిగా తిరస్కరించానన్నారు. పని కోసం ఎప్పుడూ అక్రమ మార్గాలను ఆశ్రయించలేదని, కెరీర్ కంటే ఆత్మగౌరవానికే ఎక్కువ విలువ ఇచ్చానని పరిణీత బోర్తకుర్ స్పష్టం చేశారు. ఇక పరిణీత బోర్తకుర్ 'బేపన్నా', 'సావధాన్ ఇండియా', 'గుప్తా బ్రదర్స్', 'ఏక్ థా రాజా ఏక్ థీ రాణి' వంటి పలు టెలివిజన్ షోలతో ప్రేక్షకులకు చేరువయ్యారు.




# శరవేగంగా ప్రభాస్ స్పిరిట్ షూటింగ్

## నగర శివారులో జెట్ స్పీడ్‌తో చిత్రీకరణ

రెబల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్పిరిట్' షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జెట్ స్పీడ్‌లో సాగుతుండగా.. చిత్ర బృందం ఎలాంటి విరామం లేకుండా వరుస షెడ్యూళ్లతో దూసుకెళుతోంది. స్పిరిట్ షూటింగ్‌లో ఇప్పటికే దాదాపు 70 శాతం పూర్తయినట్లు, కేవలం 30 శాతం చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం ప్రభాస్ కూడా పూర్తిస్థాయిలో సమయం కేటాయిస్తూ.. ప్రతి యాక్షన్ సన్నివేశాన్ని డూప్ లేకుండా స్వయంగా చేస్తున్నారని సమాచారం. యాక్షన్ సీక్వెన్స్‌లలో ప్రభాస్ అంకితభావం చిత్ర యూనిట్‌ను కూడా ఆకట్టుకుంటోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక దర్శకుడు సందీప్ రెడ్డి వంగా పనితీరు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రీ-ప్రొడక్షన్ దశలోనే ప్రతి సన్నివేశాన్ని, షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా సిద్ధం చేసుకునే ఆయన.. సెట్స్‌పైకి వెళ్లిన తర్వాత మాత్రం శరవేగంగా చిత్రీకరణ పూర్తి చేసే దర్శకుడిగా పేరొందాడు. 'స్పిరిట్' విషయంలోనూ అదే వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముందస్తు ప్రణాళిక కారణంగానే షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా కొనసాగుతోందని సమాచారం.

# ప్యారడైజ్ మూవీపై నాని ఫోకస్

## కొత్త చిత్రాలకు డేట్లు కుదరక నో




నేచురల్ స్టార్ నాని హీరోగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ది ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో నాని 'జడల్' అనే పూర్తి స్థాయి మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయనకు జోడీగా కయాదు లోహర్ 'సుబ్బలక్ష్మి' పాత్రలో నటిస్తోంది. విలక్షణ నటుడు మోహన్ బాబు ప్రధాన ప్రతినాయకుడిగా కనిపించనుండగా, సోనాలి కులకర్ణి, రాఘవ్ జుయల్, సంపూర్ణేశ్ బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, జీకే విష్ణు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మొదట ఈ సినిమాను ఆగస్టు 21న విడుదల చేయాలని భావించినప్పటికీ, నిర్మాణ పనులు ఆలస్యం కావడంతో విడుదల తేదీ సెప్టెంబర్ 25కు మారే అవకాశాలు ఉన్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ది ప్యారడైజ్'పై పూర్తి దృష్టి పెట్టిన నాని, ఇతర సినిమాలను తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. షూటింగ్ ఆలస్యం కావడం వల్ల ఆయన రెండు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చినట్లు సమాచారం. మొదటిది, 'హాయ్ నాన్న' దర్శకుడు శౌర్యువ్ సిద్ధం చేసిన కొత్త సినిమా. కథ నచ్చినా డేట్స్ అందుబాటులో లేకపోవడంతో, ఆ ప్రాజెక్ట్‌ను వేరే హీరోతో ముందుకు తీసుకెళ్లాలని నాని సూచించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ కథ విజయ్ దేవరకొండ వద్దకు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక రెండోది, 'జై భీమ్' దర్శకుడు టీజే జ్ఞానవేల్ రూపొందించాలనుకున్న చిత్రం. కథపై నానికి మంచి అభిప్రాయం ఉన్నప్పటికీ, డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఈ కాంబినేషన్ కార్యరూపం దాల్చలేదని తెలుస్తోంది. ప్రస్తుతం జ్ఞానవేల్ హీరో సూర్యతో తన తదుపరి చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'ది ప్యారడైజ్' పూర్తయిన తర్వాత దర్శకుడు సుజీత్‌తో కలిసి 'బ్లడీ రోమియో' అనే సినిమా చేయాలని నాని భావిస్తున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. అయితే సుజీత్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో 'ఓజీ-2' ప్రాజెక్ట్‌పైనా దృష్టి పెట్టడంతో, నాని-సుజీత్ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుందన్నది ఆసక్తికరంగా మారింది.నిర్మాతపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతో నాని తన తదుపరి కమిట్‌మెంట్లను వాయిదా వేసి, 'ది ప్యారడైజ్'ను పూర్తి చేయడంపైనే పూర్తి దృష్టి సారించినట్లు సమాచారం.

# నా లైఫ్ పార్ట్‌నర్ సెన్సిబుల్‌గా ఉండాలి

## నటి శ్రీలీల మనోగతం

టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ అండ్ ఎనర్జిటిక్ బ్యూటీ శ్రీలీల పెళ్లి, రిలేషన్‌షిప్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న బ్యూటీ.. తనకు కాబోయే వాడు ఎలా ఉండాలి? తన లైఫ్ పార్ట్‌నర్‌లో ఎలాంటి క్వాలిటీస్ వెతుకుతుంది? అనే విషయాలపై తాజాగా క్లారిటీ ఇచ్చింది. ఒక ఇంటర్వ్యూలో శ్రీలీలను రిలేషన్‌షిప్ గురించి అడగగా, తన మనసులోని మాటను పంచుకుంది. తనకు కాబోయే వాడు ముఖ్యంగా మూడు లక్షణాలు కలిగి ఉండాలని స్పష్టం చేసింది. 'నాకు లైఫ్ పార్ట్‌నర్‌గా వచ్చే వ్యక్తి చాలా సెన్సిబుల్‌గా ఉండాలి. అలాగే ఇతరుల భావాలను గౌరవించే సెన్సిటివ్ మనస్తత్వం ఉండాలి. వీటన్నింటితో పాటు మోస్ట్ ఇంపా÷-టగ్గ÷ంట్ క్వాలిటీ.. అతనికి మంచి సెన్స్ ఆఫ్ హ్యూమర్ కచ్చితంగా ఉండాలి' అని శ్రీలీల పేర్కొంది. కేవలం లుక్స్ మాత్రమే కాకుండా, వ్యక్తిత్వానికి, ఎదుటివారిని అర్థం చేసుకునే గుణానికే తాను మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఈ బ్యూటీ హింట్ ఇచ్చేసింది. ప్రస్తుతం శ్రీలీల చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గ్లామర్, యాక్టింగ్, అదిరిపోయే డాన్స్‌లతో కుర్రకారు మనసు దోచుకున్న ఈ ముద్దుగుమ్మ.. రిలేషన్‌షిప్ విషయంలో ఇంత క్లారిటీగా ఉండటంపై ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. శ్రీలీల చెప్పిన క్వాలిటీస్ విన్నాక.. 'బాస్.. ఆ క్వాలిటీస్ మనలో ఉన్నాయో లేదో ఒకసారి చెక్ చేసుకోవాల్సిందే' అంటూ నెటిజన్లు, అబ్బాయిలు సోషల్ మీడియాలో సరదా కామెంట్స్ పెడుతున్నారు.

